క్లుప్తంగా

ఘనంగా ఆదికేశవస్వామి బ్రహ్మోత్సవాలు



అశ్వవాహనంపై ఊరేగుతున్న శ్రీఆదికేశవస్వామి

నరసాపురం రూరల్ : ఆదికేశవ ఎంబేరుమనార్ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం పెద్ద అంబారీ ఉత్సవం నిర్వహించారు. అనంతరం పుష్ప కైంకర్యంతో తిరుమంజనం కార్యక్రమం నిర్వహించారు. రాత్రి అశ్వ వాహనంపై స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని ఉంచి మాఢవీధుల్లో ఊరేగించారు. స్థానాచార్యులు కె.వెంకటాచార్యులు, పెద్దింటి మోహనరామాచార్యులు తదితరులు వైదిక కార్యక్రమాలు నిర్వహించారు.

నరసాపురం బరిలో 11 మంది అభ్యర్థులు

నరసాపురం : నరసాపురం అసెంబ్లీ బరిలో 11 మంది అభ్యర్థులు నిలిచారు. వైఎస్సార్‌సీపీ, జనసేన నుంచి ముదునూరి ప్రసాదరాజు, బొమ్మిడి నాయకర్ నిలిచారు. కాంగ్రెస్ నుంచి కానూరి ప్రసాద్(బుజ్జి), బీఎస్పీ నుంచి బందెల రాజేంద్రప్రసాద్, భారత చైతన్య యువ జన పార్టీ నుంచి ఆకుల వెంకటస్వామి, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ నుంచి కొల్లి నాయకర్, భారతీయ జనసేన పార్టీ నుంచి పాలెపు నాయకర్, జై భీమ్‌రావ్ పార్టీ నుంచి పోతురాజు యాకోబ్, మిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి బుర్రా రామకృష్ణ నిలిచారు. స్వతంత్రులుగా మరో ఇద్దరు కంచర్ల వెంకటరమేష్, గాది రవి పోటీలో ఉన్నారు. ఎన్నికల సంఘం గుర్తింపు లేని పార్టీలతో సహా స్వతంత్రులకు గుర్తులు కేటాయించినట్టు నరసాపురం ఆర్డీఓ, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.అచ్యుత్ అంబరీష్ చెప్పారు.

నేడు రెండు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం

నరసాపురం రూరల్ : సార్వత్రిక ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా నరసాపురం ఎమ్మెల్యే అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు ఆయన కుమారుడు శ్రీకృష్ణంరాజుతో కలిసి బుధవారం ఉదయం 7 గంటల నుంచి లక్ష్మణేశ్వరం గ్రామంలోని నక్కావారిపేట జగనన్న కాలనీ నుంచి ప్రజాశీర్వాద ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ మేరకు మంగళవారం చీఫ్‌విప్ కార్యాలయ వర్గాలు ఓ ప్రకటన విడుదల చేశాయి. అలాగే ప్రసాదరాజు సతీమణి శారదావాణి బుధవారం ఉదయం 7 గంటల నుంచి నరసాపురం పట్టణంలోని 13వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారని స్పష్టం చేశారు.

ఆరుగురు వలంటీర్ల రాజీనామా

మొగల్తూరు: మొగల్తూరు గ్రామంలోని 1,2 సచివాలయ పరిధిలో ఆరుగురు వలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపీడీవో వి.బాబ్జిరాజు మంగళవారం తెలిపారు. వ్యక్తిగత నిఘాతో వేధిస్తున్నారనే కారణంతో రాజీనామాలు చేస్తున్నట్లు వలంటీర్లు పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. మొగల్తూరు 1 సచివాలయ పరిధిలో ఐదుగురు, మొగల్తూరు-2 సచివాలయ పరిధిలో ఒక్కరు రాజీనామాలు చేశారని, దీంతో మండలంలోని 17 గ్రామాలకు సంబంధించి ఇప్పటి వరుకు 69 మంది వలంటీర్లు రాజానామాలు చేసినట్లు ఆయన చెప్పారు.

3న అగ్నికుల క్షత్రియుల ఆత్మీయ సమ్మేళనం

యలమంచిలి: వైఎస్సార్ సీపీకి మద్దతుగా ఈ నెల 3న (శుక్రవారం) కట్టుపాలెంలో అగ్నికుల క్షత్రియుల, మత్స్యకారుల సంఘ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సంఘ నాయకులు కొల్లు మాధవరావు తెలిపారు. ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సంఘ నాయకులు మంగళవారం దొడ్డిపట్ల, గంగడుపాలెం, లక్ష్మీపాలెం, యలమంచిలిలంక, కట్టుపాలెం, అబ్బిరాజుపాలెంలో పర్యటించారు. కట్టుపాలెంలో శుక్రవారం మధ్యాహ్నం 4 గంటలకు ఎస్సీ కమ్యూనిటీహాలు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) పాల్గొంటారన్నారు. సంఘ నాయకులు కొప్పాడి శ్రీనుబాబు, పొన్నమండ నాగరాజు, పెసంగి సుబ్రహ్మణ్యం, పొన్నమండ ముత్యాలరావు పాల్గొన్నారు.

విలువలు, విశ్వసనీయత లేని వ్యక్తి చంద్రబాబు

పాలకొల్లు అర్బన్: రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత లేని వ్యక్తి మాజీ సీఎం చంద్రబాబు నాయుడని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు విమర్శించారు. పాలకొల్లులోని మాలమహానాడు కార్యాలయంలో మంగళవారం ఆయన సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ముందు సాధ్యం కాని హామీలతో ప్రజల ముందుకు వస్తారని, ఆ తరువాత వాటిని అమలు చేయరని చెప్పారు. ప్రస్తుతం అదే విధంగా 2024 మేనిఫెస్టోలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం అంటూ అనేక హామీలిచ్చారని, అవేవీ అమలు చేయడానికి సాధ్యం కాదని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్‌కి మించి సంక్షేమ పథకాలతో చంద్రబాబు మేనిఫెస్టో రూపొందించారని మండిపడ్డారు.

నీటి సమస్యకు చెక్



నిండు కుండలా ఉన్న లక్ష్మణేశ్వరం భారీ తాగునీటి ప్రాజెక్టు



పూర్తిగా నీటితో నిండిన కె.బేతపూడిలోని పంచాయతీ తాగునీటి చెరువు



గట్టువరకూ నిండిన మొగల్తూరు మండలంలోని కాళీపట్నం తాగునీటి ప్రాజెక్టు



కొత్త నవరసపురం గ్రామంలోని తాగునీటి పంచాయతీ తాగునీటి చెరువు

తీరప్రాంతమైన నరసాపురం నియోజకవర్గంలో తాగునీటి అవసరాలు ఎక్కువగా గ్రామాల్లోని ప్రజలకు భారీ తాగునీటి ప్రాజెక్టు చెరువుల ద్వారానే తీరతాయి. శివారు ప్రాంతాల వరకూ సమృద్ధిగా నీరు అందించడంతో చెరువులన్నీ పూర్తిస్థాయిలో నింపుకున్నారు. దీంతో చెరువులన్నీ జలకళతో ఉప్పొంగుతున్నాయి. నరసాపురం మండలంలో 3, మొగల్తూరు మండలంలో 3 భారీ తాగునీటి ప్రాజెక్టులు ఉండగా వీటికి సంబంధించి నరసాపురంలో 3 చెరువులు, మొగల్తూరులో 4 చెరువులు ఉన్నాయి. ఇవి కాకుండా నరసాపురం మండలంలోని 11 గ్రామాల్లో తాగునీటి చెరువులు కూడా ఉన్నాయి. వీటితో పాటు గ్రామాల్లో ఉన్న పశువుల చెరువులు, వాడకం చెరువులను కూడ పూర్తి స్థాయిలో నిండి కళకళలాడుతున్నాయి.

– నరసాపురం రూరల్



కొప్పర్రు గ్రామంలోని పంచాయతీ తాగునీటి చెరువు



నిండిన రుస్తుంబాద భారీ తాగునీటి ప్రాజెక్టు చెరువు

గడపగడపకు సంక్షేమం అందించే వ్యక్తి జగన్



తిరుమాని బాపూజీ

మొగల్తూరు: దేశంలో గడపగడపకు సంక్షేమం అందించే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ కొనియాడారు. మంగళవారం ఆయన కొత్తోటలో విలేకరులతో మాట్లాడుతూ నవరత్నాల పథకాలను ప్రతి ఒక్కరికీ అందించి నూరు శాతం అమలు చేశారన్నారు. గత పథకాలను కొనసాగిస్తూ ఆర్థిక సాయం పెంచుతూ మేనిఫెస్టోను ప్రకటిచడం జగన్‌కే చెల్లిందన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా మేనిఫెస్టో ఉందని, రాబోయే ఎన్నికలలో జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని స్పష్టం చేశారు.

చురుగ్గా పంటబోదె తవ్వకం పనులు

మొగల్తూరు: మండలంలోని పలు గ్రామాల్లో పంటబోదె తవ్వకం పనులు చేపట్టారు. సాగు నీటి అవసరాలు తీరడంతో మంచినీటి చెరువులు, పశువుల చెరువులకు నీరందేలా చర్యలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగానే మొగల్తూరు పంచాయతీలోని నక్కావారి పేట, ఇంజేటివారిపాలెం, పాలకమ్మ చెరువు, మండలంలోని కేపీ పాలెం సౌత్, నార్త్, శేరేపాలెం, మోడి గ్రామాలో పంటబోదెలను తవ్వుతున్నారు. ఆదివారం వారతిప్ప గ్రామంలో చేపట్టిన పంట బోదె తవ్వకం పనులను జేఈ ఆనంద్ పరిశీలించారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చిన వ్యక్తి జగన్



చిట్టవరంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ముదునూరి శారదావాణి

మొగల్తూరు: ఎన్నికల ముందు ఇచ్చిన హామీల కన్నా అధికారంలోకి వచ్చిన తరువాత ఎక్కువ హామీలు నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని నరసాపురం వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు తనయుడు శ్రీ కృష్ణంరాజు తెలిపారు. ప్రజాశీర్వాద ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని కొత్తోట పంచాయతీలోని జిల్లేడుతిప్ప, చింతరేవు ప్రాంతాలలో పర్యటించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత నెరవేర్చిన హామీలను వివరిస్తూ, ఆ కుటుంబానికి చేకూరిన లబ్ధిని వివరించి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ పడవల సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు లింగం ఏసుబాబు, మంతెన పాండు, జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజి, నాయకులు కర్రి ఏసుబాబు, గుబ్బల ఏడుకొండలు, రేవు రాంబాబు, కోడెళ్ళ వెంకట్రావు, వేగి బాబి, రేవు నారాయణమూర్తి, అల్లూరి రంగరాజు, పడవల సత్యనారాయణ, కొల్లాటి రాంప్రసాద్, తిరుమాని సుబ్బారావు, తిరుమాని పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.



జిల్లేడుతిప్పలో ఓ మహిళను ఓటు అభ్యర్థిస్తున్న కృష్ణంరాజు



కాళీపట్నంలో రోగి ఎక్స్‌రేను పరిశీలిస్తున్న డాక్టర్ అనిర్వన్న

నరసాపురంలో..

నరసాపురం రూరల్: మండలంలోని చిట్టవరం గ్రామంలో తన భర్త ముదునూరి ప్రసాదరాజును గెలిపించాలంటూ ఆయన సతీమణి ముదునూరి శారదావాణి మంగళవారం పలు ప్రాంతాల్లో గడపగడపకు తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, ఓట్లు అభ్యర్థిస్తూ ముందుకు సాగారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మళ్లీ ప్రసాదరాజును ఎమ్మెల్యేగాను, జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా గెలిపించాలని కోరారు. గ్రామంలో సుమారు రూ.3.5 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులతోపాటు నిర్విరామంగా జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రజలు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో తాడి లక్ష్మణరావు, చల్లా సత్యనారాయణ, కోళ్ల శ్రీను, నక్కా లక్ష్మీనారాయణ, కాకిలేటి మధు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంతో పాటు రోగులకు సలహాలు

మొగల్తూరు: నరసాపురం అసెంబ్లీ అభ్యర్థిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున ముదునూరి ప్రసాదరాజు పోటీ చేస్తున్నారు. దీంతో ప్రసాదరాజు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన సతీమణి శారదావాణి, కుమారుడు శ్రీ కృష్ణంరాజు, అల్లుడు డాక్టర్ అనిర్వన్న ప్రచారం చేస్తున్నారు.. ప్రజాశీర్వాద ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రసాదరాజు అల్లుడు డాక్టర్ అనిర్వన్న మంగళవారం కాళీపట్నం తూర్పు గ్రామంలో కొద్దిసేపు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ అసెంబ్లీ అభ్యర్థి అయిన తన మామ ప్రసాదరాజుకు, పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు ఓటేసి గెలిపించాలని కోరుతున్నారు. అయితే ఓటర్లకు స్థానిక నాయకులు డాక్టర్ గారు వచ్చారు అంటూ చెప్పడంతో తమ అనారోగ్య సమస్యలను డాక్టర్ అనిర్వన్న దృష్టికి తీసుకెళ్తున్నారు. కాళీపట్నం తూర్పులో ఓ రోగి వెన్నుపూస నొప్పితో బాధపడుతుండటంతో డాక్టర్ అనిర్వన్న రోగికి సంబంధించిన ఎక్స్‌రేలను, డాక్టర్ల రిపోర్టులను పరిశీలించి తగు సూచనలు చేశారు.

నరసాపురంలో అండర్‌గ్రౌండ్ డ్రెయిన్

- రూ.220 కోట్లతో మున్సిపాలిటీలో అండర్‌గ్రౌండ్ డ్రెయిన్ ప్రాజెక్ట్
- తొలిదశలో రూ.87 కోట్లతో పనుల మొదలు
- 1 నుంచి 9 వరకూ వార్డుల్లో సర్వే పూర్తి



పట్టణంలోని రాయిపేటలో అధ్వానంగా ఉన్న డ్రెయిన్

నరసాపురం : నరసాపురం మున్సిపాలిటీలో అండర్ గ్రౌండ్ డ్రెయిన్ వ్యవస్థ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.220 కోట్లు మంజూరు చేసింది.. ఈ భారీ ప్రాజెక్టుకు సంబంధించి రూ.87 కోట్లతో మొదటి దశలో పనులు పెట్టించడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు కృషితో మొదటి దశలో 1 నుంచి 9 వరకూ వార్డుల్లో పనులు మొదలు పెట్టేలా టెండర్లు కూడా పిలిచారు. అండర్ గ్రౌండ్ డ్రెయిన్ వ్యవస్థతో పట్టణంలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రెయిన్ వ్యవస్థకు మోక్షం కలగనుంది. పట్టణం మొత్తం అండర్ గ్రౌండ్ డ్రెయిన్ నిర్మించడానికి రూ.220 కోట్ల అంచనాలతో రూపొందించిన ప్రాజెక్ట్‌కు రాష్ట్ర ప్రభుత్వం 2022 నవంబర్‌లో ఆమోదం తెలిపింది. అంతే కాకుండా మొదటి దశలో పనులు చేపట్టడానికి రూ.87 కోట్లు మంజూరు చేసింది. దీంతో పట్టణంలో 1 నుంచి 9 వార్డుల్లో పనుల కోసం సర్వే పూర్తి చేశారు.

అస్సలు పట్టించుకోని టీడీపీ ప్రభుత్వం

పట్టణంలో డ్రెయిన్ వ్యవస్థ క్షీణ దశకు చేరుకుంది. గత టీడీపీ హయాంలో ప్రణాళికా బద్ధంగా డ్రెయిన్ నిర్మించకపోవడం, పనుల్లో నాణ్యత లోపాలు పరిస్థితిని మరింత దిగజర్చాయి. పట్టణంలో డ్రెయిన్ వ్యవస్థ ప్రక్షాళనకు భారీ ప్రాజెక్ట్ మంజూరవుతుందని గత టీడీపీ పాలకులు ఎన్నో ఏళ్ల నుంచి హామీలు గుప్పిస్తూ వచ్చారు. కానీ ప్రత్యేక ప్రాజెక్ట్ సంగతి అటుంచి ప్రస్తుతం ఉన్న డ్రెయినేజీలు సవ్యంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గత పాలకుల హయాంలో నిర్మించిన కొద్దిపాటి డ్రెయిన్స్ కూడా ప్రణాళికా బద్ధంగా లేకపోవడం అవి నిరుపయోగంగా మారాయి. నాణ్యతా లోపాలతో చాలా డ్రెయిన్స్ శిథిలమయ్యాయి.

అన్ని డ్రెయిన్స్ అధ్వానమే

ప్రస్తుతం పట్టణంలో చాలా ప్రాంతాల్లో డ్రెయిన్ ఇబ్బందులున్నాయి. పట్టణంలో బస్టాండ్ సెంటర్, మాధవాయిపాలెం, రాయపేట, రుస్తుంబాద ప్రాంతాల్లో ప్రధాన డ్రెయిన్‌లున్నాయి. వార్డులోని పలు వీధుల్లో ఉన్న ఉప డ్రెయిన్లన్నీ ఈ ప్రధాన డ్రెయిన్‌ల్లో కలుస్తాయి. ఇక డ్రెయిన్‌లు అధ్వానంగా ఉండడంతో వర్షం వస్తే బస్టాండ్ ఏరియా, పొన్నపల్లి, నందమూరి కాలనీ, వైఎస్సార్ నగర్ ప్రాంతాలు వర్షం నీరు పారక నీటమునుగుతున్నాయి.అలాగే 21, 22,23, 24, 25, 26, 27 వార్డులు, పొన్నపల్లి, మాధవాయి పాలెం, స్టేషన్ పేట ప్రాంతాల్లో మైనర్ డ్రెయిన్స్ శిథిలమయ్యాయి. అండర్‌గ్రౌండ్ డ్రెయిన్ ప్రాజెక్ట్‌తో మొత్తం డ్రెయిన్ వ్యవస్థ సమస్యకు చెక్ పడనుంది.

సమస్యలు లేకుండా పనులు



పట్టణంలో డ్రెయిన్ వ్యవస్థ అధ్వానంగా తయారైంది. లెవిల్స్ ఎక్కడా సరిగా లేవు. ఏవో నిధులతో కట్టేశాము అన్నట్టుగా డ్రెయిన్‌లు గతంలో కట్టేశారు. దీంతో కొద్దిపాటి వర్షం వస్తే డ్రెయిన్‌ల్లో నీరంతా రోడ్లమీదే ఉంటుంది. రూ.220 కోట్లు అంచనాలతో రూపొందించిన అండర్‌గ్రౌండ్ డ్రెయిన్ ప్రాజెక్ట్‌కు సీఎం ఓకే చెప్పి మొదటి దశలో రూ 87 కోట్ల పనులకు ఫైనాన్షియల్ అనుమతులు ఇచ్చారు.

– ముదునూరి ప్రసాదరాజు, ప్రభుత్వ చీఫ్‌విప్

రూ.23 కోట్లతో మున్సిపాలిటీ రోడ్ల అభివృద్ధి



సబ్‌కలెక్టర్ బంగ్లా వద్ద రూ 1.83 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్డు



పీచుపాలెం కార్తికేయ నగర్‌లో రూ 2.04 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్డు

నరసాపురం : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నరసాపురం మున్సిపాలిటీలో రోడ్లకు మహర్దశ పట్టింది. ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు పట్టణంలోని అన్ని వార్డుల్లో విస్తృతంగా పలు దఫదఫాలుగా పర్యటించి రోడ్డు అభివృద్ధిపై దృష్టి పెట్టారు. 14,15 ఆర్థిక సంఘాల నిధులు పెద్ద ఎత్తున ఖర్చు చేయించి రోడ్లు నిర్మాణాలు చేయించారు. మున్సిపల్ జనరల్ ఫండ్స్ కూడా భారీగా ఖర్చు చేయడంతో గత టీడీపీ హయాంలో శిథిలమైన రోడ్లు కొత్తరూపును సంతరించుకున్నాయి. 31 వార్డులు, 60వేల జనాభా ఉన్న పట్టణంలోని రహదారుల ఇబ్బందుల నుంచి ప్రజలకు విముక్తి కలిగింది. గత రెండేళ్లలో మొత్తం రూ.23 కోట్లు ఖర్చు చేసి రోడ్ల నిర్మాణాలు చేశారు.

పల్లెల్లో ధాన్యం కొనుగోళ్ల జోరు



సీతారామపురం నార్త్ గ్రామంలో ధాన్యం మిల్లుకు తరలించేందుకు సిద్ధం చేస్తున్న దృశ్యం



మొగల్తూరులో తేమ శాతాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ సిబ్బంది



కొప్పర్రులో ధాన్యాన్ని మిల్లుకు తరలిస్తున్న దృశ్యం



మల్లవరం గ్రామంలో మిల్లు వద్ద ధాన్యం కొనుగోళ్లు

నరసాపురం రూరల్: రైతు పండించిన పంట దిగుబడులను విక్రయించుకోవాలంటే గతంలో పడే ఇబ్బందులను తొలగిస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు అన్నదాతలకు ఉపయోగకరంగా ఉన్నాయి. తమ దిగుబడులను గ్రామాల్లోనే ఎలాంటి ఇబ్బందులు లేకుండా విక్రయించుకుంటున్నారు. రవాణా ఖర్చు మిగుతుండటం, మద్దతు ధర లభిస్తుండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నరసాపురం మండలంలో 15 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతు భరోసా కేంద్రాలు, సొసైటీల ద్వారా కొనుగోళ్లు ప్రారంభించారు. వరిలో ఏ గ్రేడు రకానికి రూ.2,203లు, కామన్ రకానికి రూ.2,183లు మద్దతు ధర ప్రకటించడం తో రైతులు కొనుగోలు కేంద్రాల్లో పంటలను అమ్ముకుంటున్నారు. నరసాపురం మండలంలో 9,167 ఎకరాల్లో వచ్చిన దిగుబడులు సుమారు 37 వేల టన్నులు ఉండవచ్చని అధికారుల అంచనా. ఇప్పటి వరకూ సుమారు 6 వేల టన్నులు కొనుగోలు చేశారు. వ్యాపారుల కంటే ప్రభుత్వం ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తుండడంతో కేంద్రాలలో కొనుగోలు చేయడానికి అన్నదాతలు ముందుకు వస్తున్నారు. రవాణా, సంచులకు అయ్యే ఖర్చులను సైతం ప్రభుత్వమే భరిస్తోంది.

క్లుప్తంగా

వలంటీర్ల రాజీనామా



రాజీనామా చేసిన పాలకొల్లు రూరల్‌-2 సచివాలయంలోని ముగ్గురు వలంటీర్లు

పాలకొల్లు అర్బన్‌: చంద్రబాబు, పవన్‌ కల్యాణ్‌ వలంటీర్లపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా పాలకొల్లు రూరల్‌ -2 సచివాలయంలో పనిచేస్తున్న ముగ్గురు వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. తమ రాజీనామా లేఖలను సచివాలయ కార్యదర్శి పవన్‌కు అందజేశారు. నిజాయతీగా పనిచేస్తున్న తమ పట్ల చంద్రబాబు, పవన్‌ల వైఖరికి నిరసగా తాము రాజీనామాలు చేస్తున్నట్లు ప్రకటించారు. వైఎస్సార్‌ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నక్కా ఇర్మియా రాజు, పార్టీ నాయకులు నల్లి నాగరాజు తదితరులు వలంటీర్లకు మద్దతుగా నిలిచారు.

కూటమిది చీటింగ్‌ మేనిఫెస్టో



కొవ్వూరి వేణు మాధవ రెడ్డి

పెనుగొండ: టీడీపీ కూటమి ఉమ్మడి మేనిఫెస్టో ప్రజలను మోసం చేసే చీటింగ్‌ సిక్స్‌ మేనిఫెస్టో అని ఏపీ విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్‌ డైరెక్టరు కొవ్వూరి వేణుమాధవ రెడ్డి విమర్శించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంక్షేమం పై ప్రజలు సోమరుపోతులై పోతున్నారంటూ నిన్న మొన్నటి వరకూ టీడీపీ గగ్గోలు పెట్టిందన్నారు. ఎన్నికలు వచ్చే సరికి సూపర్‌ సిక్స్‌ హామీలతో జనాన్ని మభ్య పెట్టేందుకు ప్రయత్నించి విఫలమైందన్నారు. సూపర్‌ సిక్స్‌, కొత్త మేనిపెస్టోలు ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. జాతీయ సంపద ఆవిరైపోతుందని, శ్రీలంక అవుతుందని విమర్శించి, నేడు సూపర్‌ సిక్స్‌తో ప్రజల మధ్యకు ఎలా వస్తున్నారని ప్రశ్నించారు. సీఎం జగన్‌ ఎన్నికల హామీల్లో 99 శాతం నెరవేర్చి ప్రజల మెప్పు పొందారన్నారు. సీఎం జగన్‌ను ఒంటిరిగా ఎదుర్కొనే దమ్ము లేక కూటమిగా వస్తున్నారని, ఎన్ని వేషాలు వేసినా రాష్ట్రంలో వైఎస్సార్‌ సీపీ విజయం ఖాయమన్నారు. ఆచంట నియోజకవర్గంలో చెరుకువాడ శ్రీరంగనాథరాజు భారీ విజయం సాధించబోతున్నారని తెలిపారు.

వైఎస్సార్‌ జెండా రంగుల గజమాలతో గోపికి సత్కారం



పాలకొల్లు 17వ వార్డులో గుడాల గోపి తదితరులకు గజమాలతో సత్కారం

పాలకొల్లు అర్బన్‌: పాలకొల్లు పట్టణంలోని 17వ వార్డులో మంగళవారం వైఎస్సార్‌ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో స్థానిక వైఎస్సార్‌ సీపీ అభిమానులు బొర్రా శ్రీనివాసరావు, చినిమిల్లి బాబి వైఎస్సార్‌ జెండా రంగులతో గజమాలను ప్రత్యేకంగా తయారు చేయించి గుడాల గోపి మెడలో వేసి సత్కరించి అభిమానం చాటుకున్నారు. గుడాల గోపి అదే దండను డీసీఎంఎస్‌ మాజీ చైర్మన్‌ యడ్ల తాతాజీ, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్‌, వార్డు ఇన్‌చార్జ్‌ సాలా నరసయ్య, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు చినిమిల్లి గణపతిరావు మెడలో వేయించి అభిమానం చాటుకున్నారు. విరజాజులు, సన్నజాజుల పువ్వులకు వైఎస్సార్‌ జెండా రంగులు అద్ది ఈ దండ కూర్చారు.

కూటమి నేతల వల్లే పింఛన్‌దారులకు కష్టాలు



పెనుగొండ రామచంద్రరావుపేటలో ప్రచారం నిర్వహిస్తున్న నరేష్‌రాజు

పెనుగొండ: సజావుగా సాగుతున్న పింఛన్ల పంపిణీకి చంద్రబాబు, వారి కూటమి నాయకులు అడ్డంకులు కల్పించి అవ్వాతాతలను అష్టకష్టాలకు గురి చేశారని మాజీమంత్రి, వైఎస్సార్‌సీపీ ఆచంట నియోజకవర్గ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు తనయుడు నరేష్‌ రాజు విమర్శించారు. మంగళవారం పెనుగొండలో రామచంద్రరావు పేట, జవ్వాది వారి వీధి, ఘంటసాల వారి వీధిల్లో శ్రీరంగనాథరాజు, ఉమాబాలలకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), ఎంపీటీసీ సభ్యుడు తాడి సుబ్బిరెడ్డి, మండల కన్వీనరు నల్లిమిల్లి బాబిరెడ్డి, పలివెల శ్రీను, పోడూరి రామయ్య, పంచాయతీ సభ్యులు పిల్లి చాముండేశ్వరరావు, దొమ్మేటి దేవి రాజేష్‌, పూతినీ డి శ్రీను, చేవూరి శ్రీదేవి శ్రీను, పార్టీ నాయకులు చాట్రాది గణేష్‌, షేక్‌ ఉమర్‌షరీఫ్‌, గుడాల ఏసు, పోడూరి అప్పాజీ, కాపిశెట్టి మణికంఠ, బళ్ల బాబీ, చెవ్వేటి రాజు, గుడాల దుర్గారావు, గంగోలు మురళీ, మేడపాటి సురేష్‌ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హామీలిచ్చి మోసం చేయడం చంద్రబాబు నైజం



ఆచంటలో వృద్ధురాలికి నమస్కరిస్తున్న శ్రీరంగనాథరాజు



ఆచంటలో అభివాదం చేస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: ప్రతి ఎన్నికల్లోనూ చంద్రబాబు నెరవేర్చని హామిలిచ్చి ప్రజలను మోసం చేయడం నైజంగా మార్చుకున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్‌ సీపీ ఆచంట నియోజకవర్గ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. మంగళవారం ఆచంటలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 2014లో రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ అంటూ హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. రూ.1.80 లక్షల కోట్లు రుణమాఫీ చేస్తానని ప్రకటించి మోసం చేశారన్నారు. అంతేగాకుండా, మహిళలకు రుణమాఫీ ఎగ్గొట్టిన నేత చంద్రబాబు అని విమర్శించారు. అధికారం చేపట్టిన తర్వాత ప్రజలను మోసం చేసే ఊసరవల్లిగా చంద్రబాబుకు పేరుందన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోని ఎవరూ నమ్మడం లేదన్నారు. 2019లో సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన హామీలే కాకుండా, ఇవ్వని హామీలను సైతం అమలు చేసి చూపించారన్నారు. సీఎం జగన్‌ సంక్షేమాన్ని అమలు చేస్తుంటే ఏపీ మరో శ్రీలంకలా మారిపోతుందని చంద్రబాబు, కూటమి నాయకులు విమర్శించారన్నారు. నేడు అంతకు మించి సంక్షేమం అమలు చేస్తామంటూ మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ఎవరూ చంద్రబాబు మాటలు నమ్మవద్దన్నారు. ఆచంట నియోజక వర్గంలో కూటమి నాయకుల్లో ఓటమి భయం పట్టుకొందన్నారు. దీంతో ప్రజలను మభ్య పెట్టడానికి దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. అవినీతిలో కూరుకుపోయిన నాయకులు, ఇతరులపైనా బురద వేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రజలు మరింత సంక్షేమం సంక్షేమం కోసం రెండూ ఓట్లు ఫ్యాన్‌ గుర్తుపై వేయాలనికోరారు. కార్యక్రమంలో ఎంటీసీ చైర్మన్‌ పెంద్ర వీర్రన్న. ఏఎంసీ ఛైర్మన్‌ చిల్లే లావణ్య, జెడ్పీటీసీ సభ్యులు గుంటూరిపెద్దిరాజు, కర్రి గౌరి సుభాషిణీ, సర్పంచ్‌ల ఛాంబర్‌ అధ్యక్షుడు సుంకర సీతారామ్‌,మాజీ ఎంపీపీ మట్టా ఆనందకుమార్‌, సర్పంచ్‌ కోట సరోజని వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్‌ అడ్డాల పెద్దిరాజు, గ్రామ అధ్యక్షుడు పెచ్చెట్టి సత్యనారాయణ,. ఎంపీటీసీ సభ్యులు ఉల్లం జ్యోతి రామానుజం, తప్పెట్ల విజయకుమారి వెంకట్రావు, పార్టీ నాయకులు దొమ్మేటి రాంబాబు, కాండ్రేకుల కనకయ్య, గురుజుకోట శ్రీను, పంచాయతీ సభ్యులు కప్పల భారతి, చదలవాడ మరియమ్మ, మెండే శ్రీనివాస్‌, జల్లి ఆంధ్రరాజు, పుచ్చకాయల రామకృష్ణ, అంబటి జయరాజు తదితరులు పాల్గొన్నారు.

దగ్గులూరులో వైఎస్సార్‌ సీపీ నేతల ప్రచారం



పాలకొల్లు మండలం దగ్గులూరు పెదపేటలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌ సీపీ నాయకులు

పాలకొల్లు అర్బన్‌: సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని వైస్‌ ఎంపీపీ యన్నాబత్తుల నాగేశ్వరరావు కోరారు. పాలకొల్లు మండలం దగ్గులూరులో మంగళవారం వైఎస్సార్‌ సీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో మాజీ సర్పంచ్‌ సప్పరపు కోటేశ్వరరావు, పార్టీ మండల గౌరవాధ్యక్షుడు ఎం మైఖేల్‌రాజు, వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్‌ తండా ఇస్సాక్‌రాజు, మాజీ ఎంపీటీసీలు కర్రి జోగయ్య, పానుకుమట్ల వీరాస్వామి, గ్రామ ఉపసర్పంచ్‌ విశ్వనాథం పేరయ్య, స్థానిక నాయకులు రావి సర్వేశ్వరరావు, కొడమంచిలి గోవింద్‌, బుడితి నాగేశ్వరరావు తదితరులున్నారు.

పోలింగ్‌ ఏజెంట్ల వివరాలు ఇవ్వాలి



ఆచంటలో ఎన్నికల సిబ్బందికి శిక్షణనిస్తున్న దృశ్యం

పెనుగొండ: ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఒక్కో బూత్‌కు ఇద్దరు ఏజెంట్లను నియమించుకుని, వారి వివరాలు సత్వరం అందించాలని ఆచంట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్‌ అధికారి వి.స్వామినాయుడు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో 187 పోలింగ్‌ బూత్‌లు ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా ఎన్నికల్లో పోటీలో ఉన్న పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల కోడ్‌ ఉల్లంఘించరాదని హెచ్చరించారు.

బరిలో ఉన్న అభ్యర్థులు

ఆచంట నియోజకవర్గంలో అసెంబ్లీకి నామినేషన్ల ఉప సంహరణ అనంతరం తొమ్మిది మంది బరిలో నిలిచారని రిటర్నింగ్‌ అధికారి వి స్వామి నాయుడు తెలిపారు. బహుజన సమాజ్‌ వాదీ పార్టీ అభ్యర్థి అలూరి చిన్నారావు(ఏనుగు,), వైఎస్సార్‌ సీపీ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు(సీలింగ్‌ ఫ్యాన్‌), కాంగ్రెస్‌ పార్టీ అభ్యర్థి నెక్కంటి వెంకట సత్యనారాయణ(హస్తం), తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పితాని సత్యనారాయణ(సైకిల్‌), జాతీయ చేతి వృత్తుల ఐక్య వేదిక పార్టీ అభ్యర్థిగా అల్లాడ సూర్య భాస్కరరావు(గ్యాస్‌ సిలిండర్‌), జై భీమ్‌రావ్‌ భారత్‌ పార్టీ అభ్యర్థిగా కాకి శ్యామ్‌కుమార్‌ (కోటు), జైభారత్‌ నేషనల్‌ పార్టీ అభ్యర్థిగా వెలగల శ్రీనివాసరెడ్డి (బ్యాటరీ టార్చ్‌), స్వతంత్ర అభ్యర్థులుగా రామోజు పూర్ణ చంద్రశేఖర్‌(బ్యాట్స్‌మెన్‌), సికిలే రత్నరాజు (ఏడుకిరణాలతో పెన్‌నిబ్‌ గుర్తులతో పోటీలో నిలిచారు.

శిక్షణ తరగతులు

ఎన్నికల విధులకు కేటాయించిన పీఓ, ఏపీవో, ఓపీఓ , పోల్‌ టీంలకు ఆచంట రామేశ్వర స్వామి సత్రంలో ఓరియంటేషన్‌ ప్రారంభించినట్లు రిటర్నింగ్‌ అధికారి వి స్వామి నాయుడు తెలిపారు. వచ్చే 5వ తేదీ వరకూ ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. మే 8, 9 తేదీల్లో రెండవ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓలు పి.నరసింహ ప్రసాద్‌, పి.పద్మజ, ఎస్‌ శ్రీనివాస్‌ దొర, డి.సుహాసినీలు, మాస్టర్‌ ట్రైనర్స్‌ తమ్మినీడి వెంకట్రామయ్య, నాగిపల్లి శ్రీనివాసు, కాసంశెట్టి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

3న కట్టుపాలెంలో అగ్నికుల క్షత్రియుల ఆత్మీయ సమ్మేళనం



అబ్బిరాజుపాలెం పర్యటించిన అగ్నికుల క్షత్రియ, మత్స్యకార సంఘ నాయకులు

యలమంచిలి: వైఎస్సార్‌ సీపీకి మద్దతుగా ఈ నెల 3న (శుక్రవారం) కట్టుపాలెంలో అగ్నికుల క్షత్రియుల, మత్స్యకారుల సంఘ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సంఘ నాయకులు కొల్లు మాధవ రావు తెలిపారు. ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సంఘ నాయకులు మంగళవారం దొడ్డిపట్ల, గంగడుపాలెం, లక్ష్మీపాలెం, యలమంచిలిలంక, కట్టుపాలెం, అబ్బిరాజుపాలెంలో పర్యటించారు. కట్టుపాలెంలో శుక్రవారం మధ్యాహ్నం 4 గంటలకు ఎస్సీ కమ్యూనిటీహాలు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) పాల్గొంటారన్నారు. సంఘ నాయకులు కొప్పాడి శ్రీనుబాబు, పొన్నమండ నాగరాజు, పెసంగి సుబ్రహ్మణ్యం, పొన్నమండ ముత్యాలరావు, మోకా ప్రేమ్‌చంద్‌, జగతాడి గంగరాజు, మేడా భైరవమూర్తి, లంకే దుర్గాప్రసాద్‌, పొన్నమండ నరసింహారావు (చిన్న), కొల్లు నరసింహారావు పాల్గొన్నారు.

ఆల్‌ ఫ్రీ బాబును ప్రజలు నమ్మే పరిస్థితి లేదు



మేకా శేషుబాబు

పాలకొల్లు సెంట్రల్‌: రాష్ట్రంలో ఎన్నికలు వచ్చినప్పుడల్లా చంద్రబాబు కల్లబొల్లి మాటలు చెబుతూ అమలు సాధ్యం కాని హామీలతో ప్రజలకు ముందుకు బూటకపు మేనిఫెస్టోతో వస్తారని మాజీ ఎమ్మెల్సీ, టీటీడీ బోర్డు సభ్యుడు మేకా శేషుబాబు విమర్శించారు. మంగళవారం టీడీపీ మేనిఫెస్టోపై శేషుబాబు మాట్లాడుతూ చంద్రబాబు ఓట్ల కోసం ఎంతకైనా దిగజారతారనడానికి టీడీపీ విడుదల చేసిన మేనిఫెస్టో నిదర్శనమన్నారు. ఆల్‌ ఫ్రీ బాబు తయారు చేసిన మేనిఫెస్టోను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. 2014లో చంద్రబాబు ఇచ్చిన హామీల్లో నిరుద్యోగ భృతి ఎంతవరకూ అమలు చేశారో చెప్పాలన్నారు. రైతు, బంగారంపై రుణ మాఫీ అని రైతులను నమ్మించి అరకొర మాఫీ చేసి చేతులు దులుపుకున్నారని గుర్తు చేశారు. డ్వాక్రా మహిళలకు రుణ మాఫీ అని చెప్పి చివరకు పది వేలు చేస్తానని చెప్పి 2019 ఎన్నికల ముందు తూతూ మంత్రంగా విదిల్చారన్నారు. జగనన్న ఇస్తున్న పథకాలకే రాష్ట్రం దివాళా తీస్తుందని ప్రశ్నిస్తున్న చంద్రబాబుకు ఇన్ని హామీల అమలు ఎలా సాధ్యపడతాయని ప్రశ్నించారు. మన రాష్ట్ర బడ్జెట్‌ రూ.3 లక్షల కోట్లు అయితే టీడీపీ విడుదల చేసిన ఈ మేనిఫెస్టోకు రూ.12 లక్షల కోట్లు కావాలన్నారు. అంటే బాబు మరో మోసానికి పాల్పడ్డారని అర్థమవుతుందన్నారు. జగనన్నను గెలిపించేందుకు ఓటర్లందరూ సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో చంద్రబాబుకి భంగం తప్పదని శేషుబాబు అన్నారు.

ఉత్సాహంగా ఇంటింటి ప్రచారం



జుత్తిగ గ్రామంలో ప్రచారం చేస్తున్న నాయకులు



నెగ్గిపూడిలో సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తున్న నాయకులు

పెనుమంత్ర: అమలు చేయలేని హామీలు ఇస్తూ ప్రభుత్వ పథకాలపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న టీడీపీ నాయకుల ప్రకటనలు చూసి మోసపోవద్దని పలువురు వైఎస్సార్‌ సీపీ సీపీ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రచారం ప్రారంభించారు. పెనుమంత్ర మండలం జుత్తిగ, నెగ్గిపూడి గ్రామాలలో మంగళవారం స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జుత్తిగ గ్రామంలో సర్పంచ్‌ తమనంపూడి వీర్రెడ్డి, నెగ్గిపూడి గ్రామంలో సొసైటీ అధ్యక్షుడు అల్లం భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ మహిళలు, వృద్ధులను ఫ్యాన్‌ గుర్తుకే రెండు ఓట్లు వేసి శ్రీరంగనాథరాజును, గూడూరి ఉమాబాలను గెలిపించడం ద్వారా వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేయడానికి తమవంతు సహకారం అందించాలని ఓటర్లను కోరుతున్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్‌ కొవ్వూరి చిన్నారెడ్డి, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు గుడిమెట్ల సాయిమురళీరెడ్డి, విద్యాకమిటీ చైర్మన్‌ వీరవల్లి రామకృష్ణమూర్తి, ఉపసర్పంచ్‌ గుత్తుల వెంకటేశ్వర్లు, నెగ్గిపూడిలో ఉపసర్పంచ్‌ అల్లం బాలసాయిరెడ్డి, బూత్‌ కన్వీనర్‌ దుంగా శ్రీనివాసరావు, కీర్తి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు 28, 31వ వార్డుల్లో గుడాల గోపి ప్రచారం

పాలకొల్లు అర్బన్‌: పాలకొల్లు పట్టణంలని బుధవారం ఉదయం 8 గంటలకు 28వ వార్డులో, మధ్యాహ్నం 3 గంటలకు 31వ వార్డులో వైఎస్సార్‌ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని గుడాల గోపికి మద్దతుగా ప్రచారం నిర్వహించాలని ఆయన కోరారు.

రహదారులకు మహర్దశ



మార్టేరు- అత్తిలి రహదారి



పెనుగొండ- మార్టేరు రహదారి



తూర్పుపాలెం శేషమ్మ చెరువు రహదారి

పెనుగొండ: ఆచంట నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో రహదారుల నిర్మాణాల నిర్లక్ష్యంతో ప్రజలు పడ్డ వెతలు వర్ణనాతీతంగా ఉండేవి. రహదారుల నిర్మాణాలుచేపట్టినా నాణ్యతా లోపంతో మూణ్ణాళ్ల ముచ్చటగా మారేవి. ముఖ్యంగా పెనుగొండ మార్టేరు రహదారి దుస్థితి చూస్తే హడలిపోయేవారు. వర్షాలు వస్తే చాలుచిన్నపాటి చెరువులుగా గోతులు వర్షపు నీటితో నిండిపోయేవి. పలు గ్రామాలను కలుపుతూ ఉండే ప్రధాన రహదారులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. చివరకు జాతీయ రహదారికి చేరే రహదారిపైనా గత ప్రభుత్వంలో శీతకన్ను వేసేవారు. వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రహదారుల తీరే మారిపోయింది. మొదటి మూడు సంవత్సరాలు కరోనా కష్ట కాలంతో నిర్మాణాలకు ఇబ్బందులు పడినా కరోనా అనంతరం రహదారులపై మాజీ మంత్రి, వైఎస్సార్‌ సీపీ చెరుకువాడ శ్రీరంగనాథరాజు ప్రత్యేక దృష్టి సారించడంతో రహదారులకు మహర్దశ ఏర్పడింది.

రూ.కోట్లతో నిర్మాణం

నాణ్యత లోపంతో మూణ్ణాళ్ల ముచ్చటగా ఉండే పెనుగొండ మార్టేరు రహదారి రూ.4 కోట్లు నాణ్యతకు రాజీ పడకుండా నిర్మించారు. పెనుగొండ మండలంలో పలు పల్లే గ్రామాలను కలుపుతూ వెళ్లే పెనుగొండ దేవ, ఆచంట సిద్ధాంతం రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. ఇప్పటికే గ్రామాల మధ్య సీసీ రహదారి నిర్మాణం పూర్తి చేశారు. బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి ఉంది. సుమారు రూ.15 లక్షలతో నిర్మాణాం చేపట్టారు. పోడూరు మండలంలో కవిటం పైడావా రహదారి రూ.2 కోట్లతోనూ, మార్టేరు అత్తిలి విస్తరణ రూ.30 కోట్లుతోనూ, సోమరాజు ఇల్లిందల పర్రు, నత్తారామేశ్వరం రూ.92 లక్షలతోనూ పూర్తి చేశారు. ఇవికాక తూర్పుపాలెం శేషమ్మ చెరువు, దొంగరావి పాలెం టోకు మార్కెట్‌ రోడ్డు నిర్మాణాలు పూర్తి చేశారు. వీటితో పాటు పెనుగొండ పైఓవర్‌ మరమ్మతులు, పెనుగొండ సిద్ధాంతం రహదారి మరమ్మతులు నిర్వహిస్తున్నారు. ఐదేళ్ల పాలనలోసుమారు రెండేళ్లుకు పైగ కరోనాతో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా, మిగిలిన మూడేళ్ల కాలంలో రహదారులకు మహర్దశ తీసుకువచ్చి ప్రజల ఇబ్బందులను తొలగించారు.



పెనుగొండ- దేవ రహదారి



సోమరాజు ఇల్లిందల పర్రు, నత్తారామేశ్వరం రహదారి



కవిటం- పైడావ రహదారి

రిటైర్డ్‌ ప్రధాపాధ్యాయులకు ఘన సత్కారం



అబ్బిరాజుపాలెం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం సుబ్బారావును సన్మానిస్తున్న యూటీఎఫ్‌ నాయకులు

యలమంచిలి: సమాజంలో ఉన్నతమైన ఉపాధ్యాయ వృత్తిలో నాలుగున్నర దశాబ్దాలు కొనసాగడం అభినందనీయమని యూటీఎఫ్‌ జిల్లా కార్యదర్శి పోలిశెట్టి క్రాంతికుమార్‌ అన్నారు. అబ్బిరాజుపాలెం మండల పరిషత్‌ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యేడిద వీర వెంకట సుబ్బారావు, కంచుస్తంభంపాలెం పంచాయతీ వాకలగరువు మండల పరిషత్‌ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మానుకొండ సుజ్ఞానరావు మంగళవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా వీరిరువురిని యూటీఎఫ్‌ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ మండల శాఖ అధ్యక్షుడు గుత్తిందీవి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పంతం రామ్మూర్తినాయుడు నాయకులు వర్దనపు సందీప్‌కుమార్‌, రామేశ్వరపు సత్యనారాయణ, కాపా శ్రీనివాస్‌, దొమ్మేటి చంద్రశేఖరరావు, భువనగడ్డ శైలజ, ముద్దల బాపిరాజు పాల్గొన్నారు.

విలువలు, విశ్వసనీయత లేని వ్యక్తి చంద్రబాబు

పాలకొల్లు అర్బన్‌: రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత లేని వ్యక్తి మాజీ సీఎం చంద్రబాబు నాయుడని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు విమర్శించారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులోని మాలమహానాడు కార్యాలయంలో మంగళవారం ఆయన సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ముందు చంద్రబాబు సాధ్యం కాని హామీలతో ప్రజల ముందుకు వస్తారని, ఆ తరువాత వాటిని అమలు చేయరని చెప్పారు. ప్రస్తుతం అదే విధంగా 2024 మేనిఫెస్టోలో హామీలిచ్చారని, అవేవీ అమలు చేయడానికి సాధ్యం కాదని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్‌కి మించి సంక్షేమ పథకాలతో చంద్రబాబు మేనిఫెస్టో రూపొందించారన్నారు. చంద్రబాబుకు ఓటేస్తే వలంటీర్‌ వ్యవస్థ పోయి జన్మభూమి కమిటీలు తెరపైకి వస్తాయని, వారు లంచాల రూపంలో దండుకుంటారని మంగరాజు దుయ్యబట్టారు. రాష్ట్రంలో మరోసారి ఫ్యాన్‌ గాలి సునామీ రాబోతోందని మంగరాజు జోస్యం చెప్పారు. రాష్ట్ర ప్రజలు సంక్షేమ సారథి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డిని మరలా సీఎం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.